
సాక్షి
ఎన్టీఆర్ జిల్లా
ఆదివారం । 21 । జనవరి । 2024



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 520.30 అడుగుల వద్ద ఉంది. సాగర్ జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 900 క్యూసెక్కులు విడుదలవుతోంది.



సీఎం జగన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

సీఎం వైఎస్ జగన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎంపీ కేశినేని నాని అన్నారు. పెండ్యాలలో రక్షిత మంచినీటి పథకం ఓవర్ హెడ్ ట్యాంక్‌ను ప్రారంభించారు. –8లో▸



నిత్యాన్నదానానికి విరాళం

ఇంద్రకీలాద్రి: బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో జరిగే నిత్యాన్నదానానికి హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌కు చెందిన భారతుల రవిశంకర్ కుటుంబం శనివారం రూ.లక్ష విరాళం సమర్పించింది.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

యన్.టి.ఆర్. జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 93929 17733 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెట్ ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ మీకు కావలసిన ఇసుక క్వాంటిటీని నేరుగా ఇసుక రీచ్ వద్ద తగినంత అమౌంట్ చెల్లించి పొందగలరు.
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

21-01-2024

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
విజయవాడ వెస్ట్	రూ.645/-	జగ్గయ్యపేట	రూ. 755/-
విజయవాడ సెంట్రల్	రూ.645/-	తిరువూరు	రూ. 835/-
విజయవాడ ఈస్ట్	రూ.725/-	మైలవరం	రూ. 745/-
నందిగామ	రూ.680/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 95536 92031

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

న్యూస్‌రీల్

తిరుమలగిరి దేవస్థానం చైర్మన్‌గా భరద్వాజ



జగ్గయ్యపేట అర్బన్: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో వేంచేసియున్న స్వయంభూ వాల్మీకోద్భవ శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం నూతన పాలకమండలి చైర్మన్‌గా వత్సవాయి మండలం, మక్కపేటకు చెందిన కొమరగిరి భరద్వాజ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర దేవదాయశాఖ నుంచి వచ్చిన నియామక ఉత్తర్వులను ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను శనివారం తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో భరద్వాజకు అందజేశారు. తనకు చైర్మన్ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఉదయభానుకు భరద్వాజ కృతజ్ఞతలు తెలిపారు. తిరుమలగిరి దేవస్థాన మాజీ చైర్మన్ పసుపులేటి సుబ్రహ్మణ్యం, విశ్వభారతి, శ్రీలక్ష్మి కళాశాలల డైరెక్టర్ కె.పద్మశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో కాన్పులు పెరగాలి

లబ్బీపేట(విజయవాడతూర్పు): జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కాన్పుల సంఖ్య పెరగాలని వైద్యాధికారులను డీఎంహెచ్‌ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని ఆదేశించారు. పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ వైద్యాధికారులతో ఆమె శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కింద ఆస్పత్రిలో చికిత్స పొంది, డిశ్చార్జి తర్వాత ఇంటికి వచ్చిన రోగుల నివేదికను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. పీహెచ్‌సీల్లో అన్ని వేళలా కాన్పులు నిర్వహించేందుకు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం డీపీఎంఓ డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వైవిద్య విప్లవం

- నరికొత్త పథకాలతో ప్రజల చెంతకే వైద్య సేవలు
- రోగుల ఇంటి వద్దే అవసరమైన మందుల పంపిణీ
- ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక యంత్ర పరికరాలు
- హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక దృష్టి
- సమర్థంగా వైఎస్సార్ ఆరోగ్య శ్రీ సేవలు



పీహెచ్‌సీలో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక వ్యాధి నిర్ధారణ యంత్ర పరికరాలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం పెరిగింది. ప్రభుత్వాస్పత్రులకు వెళ్తే నాణ్యమైన వైద్యంతో ఆరోగ్యం కుదుటపడుతుందని ప్రజలు భావిస్తున్నారు. కచ్చిత వ్యాధి నిర్ధారణతోపాటు, సరైన సమయంలో మెరుగైన వైద్య సేవలు అందిస్తుండటంతో ప్రభుత్వాస్పత్రులను పెద్ద సంఖ్యలో రోగులు ఆశ్రయిస్తున్నారు. గతంతో పోలిస్తే ప్రభుత్వాస్పత్రులకు వచ్చే రోగుల సంఖ్య రెండు రెట్లు పెరగడమే ఇందుకు నిదర్శనం. విజయవాడ ప్రభుత్వాస్పత్రికి గతంలో రోజుకు 1200 మంది రోగులు ఓపీకి వచ్చేవారు. ఇప్పుడు వారి సంఖ్య 3,500కు చేరింది. మరోవైపు ప్రజారోగ్యంపై సైతం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. గ్రామాలకే వైద్యులను పంపించ డంతో పాటు, వ్యాధులపై విస్తృతంగా అవగాహన కలిగిస్తోంది. దీర్ఘకాలిక వ్యాధుల వల్ల దుష్ఫలితాలకు గురికాకుండా క్రమంతప్పకుండా మందులు వాడేలా రోగులను చైతన్యపరుస్తోంది.

గడప వద్దకే మందులు

వైద్య రంగంలో వినూత్న పథకాలతో గ్రామాలకే స్పెషలిస్టు వైద్యులను పంపిన ప్రభుత్వం, ఇప్పుడు గడప వద్దకే మందుల పంపిణీకి శ్రీకారం చుట్టింది. గుండె జబ్బులు, కిడ్నీ, లివర్ సంబంధిత వ్యాధులబారిన పడి కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు అవసరమైన మందులను ప్రత్యేకంగా కొనుగోలు చేసి వారి ఇంటికే చేర్చుతోంది. అలాంటి రోగులు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి వస్తే, గతంలో వారు ఏ మందులు వాడుతున్నారో అక్కడ ఉన్న స్పెషలిస్టు వైద్యులు పరిశీలిస్తారు. తమ వద్ద ఉన్న మందులు అందించడంతో పాటు, ప్రత్యేకంగా అవసరమైన మందులను సీడీఎస్ యాప్‌లో నమోదు చేస్తారు. దీంతో రోగి ఉండే ప్రాంతంలోని వెల్‌నెస్ సెంటర్‌కు పోస్టు ద్వారా ఆ మందులు చేరతాయి. వాటిని మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు సంబంధిత రోగుల ఇంటికే తీసుకెళ్లి అందజేస్తారు. ఈ వినూత్న కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది.

కొనసాగుతున్న రెండో విడత ఆరోగ్య సురక్ష

జిల్లాలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ఈ నెల రెండో తేదీన లాంఛనంగా ప్రారంభమయ్యాయి. గ్రామాలతో పాటు, పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రతి సచివాలయానికి ఒక వైద్య శిబిరం చొప్పున నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 257, పట్టణ ప్రాంతాల్లో 330 వైద్య శిబిరాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించారు. ఈ నెలలో గ్రామాల్లో 69, విజయవాడలో 59, ఇతర మునిసిపాలిటీల్లో 17 క్యాంపులు నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే దాదాపు 100కు పైగా వైద్య శిబిరాలను పూర్తి చేశారు. ముఖ్యంగా మొదటి విడత కార్యక్రమంలో గుర్తించిన దీర్ఘకాలిక రోగులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు.

హైరిస్క్ గర్భిణులకు నిరంతర పరీక్షలు

గర్భిణులను వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. వారిలో రక్తపోటు, థైరాయిడ్ వంటి సమస్యలతో హైరిస్క్ ఉన్న గర్భిణులను గుర్తించి డెలివరీ తేదీకి ముందుగానే వారిని ఆస్పత్రులకు తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. వారిని తరలించేందుకు తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లను అందుబాటులోకి తెచ్చారు. వైద్యులు, సిబ్బంది నిరంతరం హైరిస్క్ ఉన్న వారికి పరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేస్తున్నారు. గర్భిణులకు ఇప్పుడు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా స్కానింగ్‌లు చేస్తున్నారు. అందులో భాగంగా పలు యూపీహెచ్‌సీల్లో అల్ట్రాసౌండ్ స్కానింగ్ మెషిన్‌లు ఏర్పాటు చేశారు.



కేతవీరునిపాడులో రోగి ఇంటి వద్దకే వెళ్లి మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది

ప్రజారోగ్యం పటిష్టం



రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. అందులో భాగంగా ప్రవేశ పెడుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేస్తున్నాం. కుటుంబ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమాలతో ప్రజల చెంతకే వైద్య సేవలు చేరువయ్యాయి. తాజాగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇంటికే మందులు అందించే కార్యక్రమాన్ని చేపట్టాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నాం.

– డాక్టర్ మాచర్ల సుహాసిని, డీఎంహెచ్‌ఓ

మత సామరస్యానికి ప్రతీక షాబూఖారీ దర్గా



ఇబ్రహీంపట్నం(మైలవరం): కొండపల్లిలోని షాబూఖారీ దర్గా మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా అన్నారు. షాబూఖారీ దర్గా 427వ ఉరుసు తొలిరోజైన శనివారం దర్గాను ఆయన దర్శించుకుని చాదర్ సమర్పించారు. మసీదు పీఠాధిపతి మహ్మద్ అల్తాఫ్‌రజా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీఐ ఎం.సత్యనారాయణ, ఎస్ఐ విజయలక్ష్మి బాబాను దర్శించుకున్నారు. మదర్సా విద్యార్థులకు నూతన వస్త్రాలు అందజేశారు. పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో మంత్రి పినిపే విశ్వరూప్



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ దంపతులు శనివారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన మంత్రి విశ్వరూప్ దంపతులకు ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం మంత్రికి వేద పండితులు ఆశీర్వచనం, ఆలయ ఈఓ కె.ఎస్.రామారావు అమ్మవారి ప్రసాదాలు, పట్టువస్త్రాలను అందజేశారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

మంచి పోరాటము పోరాడితిని. నా పరుగు కడ ముట్టించితిని. విశ్వాసము కాపాడుకుంటిని. ఇక మీదట నా కొరకు నీతి కిరీటముంచబడియున్నది. 2 తిమోతి. 4:7




జననం: 02-08-1938
మరణం: 07-01-2024

కీ.శే. ఆదిమళ్ల సరోజినమ్మ గారు
(W/o. కీ.శే. ఆదిమళ్ల జార్జి గారు)

మానవత్వం, మంచితనంతో, ప్రేమతో మమ్ములను అలరించి విద్యను, విలువలను, దేవుని యెడల భయభక్తులు నేర్పి మమ్ములను ఉన్నతులుగా తీర్చిదిద్దటంలో ప్రధాన భూమిక మా అమ్మ. మీ మధురస్మృతులు మా హృదయాలలో పదిలంగా ఉంటాయి. మీ మరణం మాకు తీరని లోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవుని ప్రార్థిస్తూ...

కుమారులు - కోడళ్ళు:
ఆదిమళ్ల జార్జి స్టీవెన్‌సన్, Rtd. Dy. E.E., APSPHCL - మేరి
ఆదిమళ్ల జార్జి విక్టర్ బాబుజీ, Rtd. AGM, Andhra Bank - పద్మావతి

కుమార్తెలు - అల్లుళ్ళు:
మందా జ్యోతి - ప్రభాకరరావు
మందా రత్నకుమారి - ఎలీయా

మనుమలు:
ఆదిమళ్ల ప్రవీణ్ కుమార్ - జెస్సీ సొమ్య
ఆదిమళ్ల చైతన్య పవన్‌కుమార్ - యజ్ఞ యశస్విని
ఆదిమళ్ల సుధాకర్ - సుదీప్తి నవ్య
మందా విక్టర్ ప్రేమ్‌సాగర్ - పద్మజ
మందా ఎలీష

మనుమరాండ్రు:
బలుసుపాటి రాజకుమారి - రాకేష్
జొన్నలపూడి శిరీష - నవీన్
నూతక్కి సరోజిని - సుశాంత్
దివ్యశ్రీ - సయ్యద్ ఇర్ఫాన్
మందా అనూష

మునిమనుమలు: ఆదిమళ్ల రియాన్ చక్రవర్తి, ఆదిమళ్ల శ్రేయాన్ సాత్విక్, బలుసుపాటి రిషిప్రీతమ్, నూతక్కి శషేలీక్ శామ్‌సన్, నూతక్కి సహర్ష్
మునిమనుమరాండ్రు: బలుసుపాటి రాగవర్షిణి, సయ్యద్ అవ్యఫాత్విమా, జొన్నలపూడి నిత్యయోగిత

అత్యద్భుతం.. సామాజిక న్యాయ మహాశిల్పం



అంబేద్కర్ విగ్రహాన్ని తిలకిస్తున్న సందర్శకులు

తొలిరోజు పోటెత్తిన సందర్శకులు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): స్వరాజ్య మైదానంలో ఏర్పాటైన అంబేడ్కర్ 206 అడుగుల విగ్రహం, స్మృతి వనాన్ని తిలకించేందుకు శనివారం సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా సామాజిక న్యాయ మహా శిల్పం (అంబేడ్కర్ విగ్రహం), స్మృతి వనాన్ని శుక్రవారం జాతికి అంకితమిచ్చిన విషయం విదితమే. శనివారం నుంచి స్మృతివనాన్ని సందర్శించేందుకు ప్రజలకు అవకాశం కల్పించారు. దీంతో చిన్నారుల నుంచి పండుటాకుల వరకు సామాజిక న్యాయ మహా శిల్పాన్ని చూసేందుకు బారులు తీరారు. టికెట్ కౌంటర్ కిట కిటలాడింది. విగ్రహావిష్కరణకు వివిధ జిల్లాల నుంచి తరలి వచ్చిన వారిలో కొందరు శనివారం కూడా నగరంలో ఉండి ఆ మహా శిల్పాన్ని తనివితీరా తిలకించారు. మహాశిల్పం ఎదుట విద్యార్థులు, యువకులు సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు. ఉదయం నుంచే ఇక్కడ సందర్శకుల సందడి నెలకొంది. సాయంత్రం నుంచి రద్దీ పెరిగింది. రాత్రి వేళల్లో విద్యుత్ కాంతుల్లో అంబేద్కర్ విగ్రహాన్ని చూడాలని కొందరు చీకటి పడిన తర్వాత స్మృతివనానికి చేరుకున్నారు. దూర ప్రాంతాల నుంచి ఆటోలు, సొంత కార్లతో స్మృతివనాన్ని సందర్శించేందుకు కుటుంబాలతో కదలి వచ్చారు. కొందరు తల్లులు నెలల వయసున్న పిల్లలను ఎత్తుకుని మహాశిల్పం ప్రాంగణంలో కనిపించారు. దివ్యాంగులు త్రిచక్ర వాహనాలపై వచ్చి అంబేడ్కర్ విగ్రహాన్ని చూసి మురిసిపోతున్నారు. అతి తక్కువ కాలంలో స్మృతివనాన్ని ప్రభుత్వం అద్భుతంగా తీర్చిదిద్దిందంటూ సందర్శకులు అభినందనలు కురిపించారు.



అంబేద్కర్ మైనం విగ్రహాన్ని సెల్ ఫోన్లలో బంధిస్తూ..



అంబేద్కర్ జీవిత విశేషాలను పిల్లలకు వివరిస్తున్న సందర్శకులు

ఉన్నత విద్యను చేరువ చేసేందుకు సంస్కరణలు

యూజీసీ చైర్మన్ మామిడాల జగదీష్‌కుమార్



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ఆచార్య జగదీష్‌కుమార్, ఆచార్య హేమచంద్రారెడ్డి తదితరులు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల్లో ఎక్కువ మందికి ఆంగ్లం రాదని, ఫలితంగా ఉన్నత విద్యారంగంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ఆచార్య మామిడాల జగదీష్‌కుమార్ అన్నారు. వారికి ఉన్నత విద్యను మరింత చేరువ చేసేందుకు సంస్కరణలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. సెంటర్ ఫర్ ఆంధ్రప్రదేశ్ స్టడీస్ ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్‌లో వలస పాలనకు ముందు - ఆతర్వాత విద్యావిధానం- సమగ్ర విద్యావ్యవస్థకు ముందున్న మార్గం' అంశంపై పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆవరణలో శనివారం జాతీయ సదస్సు నిర్వహించారు. ఆచార్య జగదీష్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యావ్యవస్థను మరింత పరిపుష్టం చేయటానికి నూతన విద్యా విధానం-2020ను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. విద్యార్థులు ఎన్నో ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక నేపథ్యాల నుంచి వస్తారని వారికి అనుగుణంగా విద్యను అందుబాటులో ఉంచడానికి ప్రభుత్వం విద్యావిధానంలో సంస్కరణలు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. 2047 నాటికి భారత్ ప్రపంచ నాయకత్వాన్ని చేపట్టి విశ్వగురువుగా ఎదుగుతుందన్నారు. ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ.. నూతన విద్యావిధానంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో అనేక సంస్కరణలు తీసుకొచ్చి విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు. సమగ్ర విద్యాబోధనలో తీసుకొచ్చిన చర్యలు విద్యార్థులకు సంపూర్ణ విజ్ఞానాన్ని అందించేందుకు అండగా ఉంటున్నాయన్నారు. ఆంధ్రా విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు, సెంటర్ ఫర్ ఆంధ్రప్రదేశ్ స్టడీస్ అధ్యక్షుడు డాక్టర్ కర్రి రామరెడ్డి, డాక్టర్ జి.రంగనాథం, డాక్టర్ డి.ఎస్.వి.ఎస్.బాలసుబ్రహ్మణ్యం, కళాశాల కార్యదర్శి పి.లక్ష్మణస్వామి పాల్గొన్నారు.

తప్పక సందర్శించండి! విజయవాడలో అతిపెద్ద జ్యూయలరీ ఎగ్జిబిషన్ & సేల్

నేడే ఆఖరి రోజు. ఈ అవకాశాన్ని వదులుకోకండి!



75th edition
THE JEWELLERY EXPO
INDIA'S FINEST JEWELLERY EXHIBITION & SALE
19 20 21 జనవరి 2024
A PLUS కన్వెన్షన్ సెంటర్, విజయవాడ.
(మునిసిపల్ ఎంప్లాయిస్ కాలనీ, మెయిన్ రోడ్, బెంజసర్కిల్)
Timing:
1,00,000+ జ్యూయలరీ డిజైన్స్
20,000+
100+ జ్యూయలరీ బూత్స్
UNITED EXHIBITIONS

క్లుప్తంగా

తైక్వాండో పోటీల్లో జిల్లాకు ఐదు పతకాలు



విజయవాడస్పోర్ట్స్: జాతీయ జూనియర్, సీనియర్ స్త్రీ, పురుషుల తైక్వాండో పోటీల్లో ఉమ్మడి కృష్ణా జిల్లా క్రీడాకారులు సత్తా చాటుతున్నారు. రాజస్థాన్‌లోని సువైమాథోపూర్‌లో ఈ నెల 19వ తేదీ నుంచి ఈ పోటీలు జరుగుతున్నాయి. శనివారం పలు విభాగాల్లో నిర్వహించిన ఫైనల్స్‌లో జిల్లా క్రీడాకారులు ఎస్.పావనిసాయి, వై.చంద్రికనాయుడు, కె.దైవకుమారి, షేక్ చాన్‌బాషా సిల్వర్ మెడల్‌ను సాధించగా, ఎస్.సంజన బ్రాంజ్ మెడల్‌ను కైవసం చేసుకుంది. పతకాలు సాధించిన క్రీడాకారులను కృష్ణా జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి ఎం.అంకమ్మరావు, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) కోచ్ పి.గౌరీశంకర్ అభినందించారు. ఈ నెల 21వ తేదీ ఆదివారం వరకు ఈ పోటీలు కొనసాగుతాయని చెప్పారు. జిల్లాకు మరి కొన్ని పతకాలు వచ్చే అవకాశం ఉందన్నారు.

ముగిసిన క్రాస్ కంట్రీ పోటీలు

ఉయ్యూరు: కృష్ణా యూనివర్సిటీ ఆధ్వర్యంలో స్థానిక ఏజీఅండ్ఎస్‌జీ సిద్ధార్థ కళాశాల క్రీడామైదానంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న 12వ అంతర్ కళాశాలల క్రాస్ కంట్రీ పోటీలు శనివారంతో ముగిశాయి. పురుషుల విభాగంలో విజయవాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రథమ, ఉయ్యూరు సిద్ధార్థ డిగ్రీ కళాశాల ద్వితీయ, గుడివాడ ఏఎన్నార్ కళాశాల తృతీయ స్థానాల్లో నిలిచాయి. మహిళల విభాగంలో ఉయ్యూరు డిగ్రీ కళాశాల ప్రథమ, విజయవాడ మహిళా సిద్ధార్థ ద్వితీయ, గుడివాడ ఏఎన్నార్ తృతీయ స్థానాల్లో నిలిచాయి. విజేతలకు సిద్ధార్థ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీరామ్, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్ కుమార్, బహుమతులు అందజేశారు. వ్యాయామ అధ్యాపకులు కోటేశ్వరరావు, చంద్రబాబు, బాలకృష్ణ పోటీలను పర్యవేక్షించారు.

RAILWAY RECRUITMENT BOARD
Notification Released
ALP (Asst. Loco Pilot) LAST DATE: 19-2-24
5696 VACANCIES
ALP / NTPC / GROUP-D / JE / RPF
29-1-2024 (1.30 pm - 4.30 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell: 9392668899
www.sreedharscce.com

సీఎం జగన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

విజయవాడ ఎంపీ కేశినేని నాని

కంచికచర్ల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శ్రీనివాస్ (నాని) తెలిపారు. మండలంలోని పెండ్యాల గ్రామంలో ఎంపీ నిధులు రూ. 40 లక్షలతో నూతనంగా నిర్మించిన రక్షిత మంచినీటి పథకం ఓవర్ హెడ్ ట్యాంకును ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ అరుణ్‌కుమార్‌లతో కలసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ నాని మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని చెప్పారు. గ్రామంలో రూ.70 లక్షల నిధులతో సీసీ రోడ్లు, ఓహెచ్‌ఆర్‌ను నిర్మించామని తెలిపారు. బెజవాడ నడిబొడ్డున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించటం దేశం గర్వించదగ్గ పరిణామమని చెప్పారు. దళిత ముఖ్యమంత్రులు, నాయకులు, దళిత పార్టీలు పాలించిన రాష్ట్రాల్లోనూ అంబేడ్కర్ విగ్రహాలను రాష్ట్రం నడిబొడ్డున గానీ ఎత్తయిన విగ్రహాలను గానీ ఏర్పాటు చేయలేకపోయారని తెలిపారు. కానీ సీఎం జగన్ మాత్రం రాష్ట్రం నడిబొడ్డున 206 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటుచేసి చరిత్ర సృష్టించారని చెప్పారు. అన్ని వర్గాలకు న్యాయం చేయటం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నందిగామ నియోజకవర్గ విద్యార్థులు ఢిల్లీ స్థాయిలో చదువుకునేలా ఈ ప్రాంతానికి కేంద్రీయ విద్యాలయం తీసుకొచ్చిన ఎమ్మెల్యే గొప్ప నాయకుడని తెలిపారు. ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ నందిగామ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే తిరిగి సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతి, ఎంపీటీసీ సభ్యులు షేక్ బడేహ జరత్, నాయకులు కోదాటి రామకృష్ణ, షేక్ పీర్ సామియా, షేక్ ఖాజాబాషా, షేక్ చాన్‌బహదూర్, పాటిబండ్ల హరిజగన్నాధరావు, పాపట్ల స్వామి, మార్త శ్రీనివాసరావు పలువురు పాల్గొన్నారు.



పెండ్యాలలో ఓవర్ హెడ్ ట్యాంకు శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ తదితరులు

నెలాఖరులో టిడ్కో గృహాల పంపిణీ

టిడ్కో చైర్మన్ ప్రసన్నకుమార్

మచిలీపట్నంటౌన్: మచిలీపట్నంలో నిర్మించిన టిడ్కో గృహాలను ఈ నెలాఖరులో రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ తెలిపారు. అధికారులతో కలిసి శనివారం ఆయన టిడ్కో గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలనే దిశగా గృహసముదాయాలను పరిశీలించామని చెప్పారు. ఈ నెల చివరి వారంలో రాష్ట్ర మంత్రి సురేష్, స్థానిక శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని), ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా 1300 మంది లబ్ధిదారులకు టిడ్కో గృహాలను పంపిణీ చేసి సొంతింటి కలను నిజం చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లక్ష్య సాధనలో అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమంలో టిడ్కో ఎస్ఈ చిన్నోడు, నగర కమిషనర్ జి.చంద్రయ్య, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న చైర్మన్ ప్రసన్నకుమార్

దుర్గ గుడి అభివృద్ధి పనులపై ఈవో సమీక్ష

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అభివృద్ధి పనులపై ఈవో కెఎస్.రామారావు శనివారం సమీక్షించారు. తొలుత మహా మండపం నాల్గో అంతస్తులోని ఈవో చాంబర్‌లో దేవస్థాన ఈఈలు కేవీఎస్ కోటేశ్వరరావు, రమాదేవితో పాటు డీఈ, ఏఈలతో చర్చించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని లక్ష కుంకుమార్చన ప్రాంగణం, రాజగోపురం ఎదుట, మల్లేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణ పనులు, అన్నదాన భవనం, ప్రసాదం పోటుతో పాటు గోశాల వద్ద జరుగుతున్న కొండ తొలగింపు పనులను పరిశీలించారు. మల్లేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులు శివరాత్రి నాటికి పూర్తి కావాలని, శివరాత్రికి స్వామి వారి దర్శనం భక్తులకు కలిగేలా పనులు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ వైదిక కమిటీ సభ్యులు, దేవస్థాన అధికారులు పాల్గొన్నారు.



లక్ష కుంకుమార్చన వేదిక వద్ద సూచనలు ఇస్తున్న ఈవో రామారావు

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు బాలురు మృతి



బాలుడి మృతదేహం పరిశీలిస్తున్న గణేష్

పాయకాపురం(విజయవాడరూరల్): ఆడుకుంటూ డ్రెయినేజీలో పడిపోయి మూడేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన సుందరయ్యనగర్‌లో శనివారం చోటుచేసుకుంది. ఓర్సు మల్లయ్య, భవానీల రెండో కుమారుడు యేసుపాదం (3) మధ్యాహ్నం ఇంటి బయట వున్న టెలికం నెట్‌వర్క్ స్తంభాన్ని పట్టుకొని ఆడుకొంటూ ప్రమాదవశాత్తూ పక్కనే ఉన్న డ్రెయినేజీలో పడిపోయాడు. ఇది గమనించని తల్లిదండ్రులు చుట్టుపక్కల విచారించి బాలుడి ఆచూకీ లేకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. స్థానికులు వెతుకుతున్న సందర్భంలో డ్రెయినేజీలో బాలుడు పడి ఉండటాన్ని గమనించారు. కాల్వ నుంచి పైకి తీసి చూడగా అప్పటికే బాలుడు మృతి చెందినట్టు గమనించారు. తమ బిడ్డ మృతి చెందిన విషయాన్ని జీర్ణించుకోలేని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోదుగుల గణేష్, వి.శ్రీనివాస్, వై.తిరుపతిరావు తదితరులు బాధిత కుటుంబాన్ని ఓదార్చారు.

క్వారీ గుంతలో పడి....

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): క్వారీ గుంతలో పడి బాలుడు మృతి చెందిన ఘటన కొండపల్లి శ్రామికనగర్‌లో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... వత్సవాయి మండలం లింగాల గ్రామానికి చెందిన బండారు గోపి ఆరేళ్ల క్రితం కూలి పనుల కోసం ఈ ప్రాంతానికి వచ్చారు. గోపీకి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఒకటో తరగతి చదువుతున్న కుమారుడు నాగ వెంకటసాయి (6) ఆడుకునేందుకు క్వారీ గుంత వైపు వెళ్లాడు. మూతపడిన క్రషర్ వద్ద ఇరుక్కుపోయిన గాలిపటం తీసేందుకు ప్రయత్నించగా ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న గుంతలో పడ్డాడు. ఎంతసేపటికీ ఇంటికి రాని కుమారుడి కోసం తల్లిదండ్రులు వెతకగా క్వారీ గుంతలో శవమై కనిపించాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాలుడి మృతదేహాన్ని బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.



నాగ వెంకటసాయి మృతదేహం

దమ్ము ట్రాక్టర్ తిరగబడి వ్యక్తి మృతి

నందిగామ టౌన్: మాగాణి భూమిలో దమ్ము చేస్తున్న ట్రాక్టర్ తిరగబడిన ఘటనలో వ్యక్తి మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు... చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామానికి చెందిన కురగంటి నూకయ్య రోజూ మాదిరిగానే శుక్రవారం కూడా గ్రామంలోని రైతుకు చెందిన వ్యవసాయ పొలంలో కూలీ పనికి వెళ్లాడు. మాగాణి భూమిలో దమ్ము చేస్తున్న ట్రాక్టర్ ఒక్కసారిగా తిరగబడి నూకయ్యపై పడింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన నూకయ్య అక్కడికక్కడే మృతి చెందగా మరొక కూలి వలిబోయిన రమేష్‌కు తీవ్ర గాయాలవటంతో నందిగామ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగం పేరుతో మోసం

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ. 3 లక్షలు తీసుకొని మోసగించిన వ్యక్తిపై కొత్తపేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వించిపేట గాంధీబొమ్మ సెంటర్‌కు చెందిన షేక్. రిజ్వానాకు తెలిసిన వారి ద్వారా సతీష్‌రెడ్డి అనే వ్యక్తి పరిచయమయ్యాడు. తరచూ ఫోన్‌లో మాట్లాడుతూ ఉంటాడు. తనకు పెద్ద పెద్ద వాళ్లు పరిచయం ఉన్నారని చెప్పాడు. ఈ క్రమంలో డిగ్రీ చదువుతున్న రిజ్వానా కుమారుడికి ప్రభుత్వం ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. అందుకు రూ.7 లక్షలు ఖర్చవుతుందని తెలిపాడు. దీంతో రిజ్వానా నగలు తాకట్టు పెట్టి సతీష్‌రెడ్డికి రూ.3 లక్షలు ఇచ్చింది. రోజులు గడుస్తున్నా ఉద్యోగం గురించి ఏ సమాధానం చెప్పడం లేదు. దీంతో తాను మోసపోయానని గుర్తించి రిజ్వానా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నందిగామ: ఓ టీ స్టాల్ వ్యాపారి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ పండు దొర తెలిపిన సమాచారం ప్రకారం .. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ప్రజాపతి శ్రీను (28) కొంతకాలంగా నందిగామలో ఉంటూ టీ స్టాల్ నడుపుతున్నాడు. శ్రీను భార్య గుంటూరులోని ఆమె తల్లి ఇంట్లో ఉంది. ఈ క్రమంలో శనివారం శ్రీను ఎంతసేపటికీ ఇంటి తలుపులు తీయకపోవడంతో యజమాని పక్కనే ఉన్న కిటికీలోనుంచి పరిశీలించగా శ్రీను ఫ్యాన్ కు ఉరివేసుకొని కనిపించాడు. వెంటనే కిందకు దించి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తేల్చారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఖేలో ఇండియా బాలికల స్విమ్మింగ్ పోటీలు ప్రారంభం



ఖేలో ఇండియా బాలికల స్విమ్మింగ్ పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం



స్విమ్మింగ్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

విజయవాడస్పోర్ట్స్: ఖేలో ఇండియా దక్షిణ భారత జూనియర్ బాలికల స్విమ్మింగ్ పోటీలు గాంధీనగర్‌లోని సర్ విజ్జి మునిసిపల్ కార్పొరేషన్ స్విమ్మింగ్ పూల్‌లో శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఇండియన్ పోస్టల్ సర్వీస్ ఎస్ఎస్ఆర్ఎం ఎం.బాలసరస్వతి ఈ పోటీలను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల నుంచి 73 మంది క్రీడాకారులు ఈ పోటీలకు ప్రాతినిధ్యం వహించారు. 15 విభాగాల్లో రెండు రోజుల పాటు ఈ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అక్వాటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.గోవిందరాజు, కృష్ణా జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి, కార్యదర్శి ఐ.రమేష్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా పరిశీలకుడు డి.కన్నన్, ఖేలో ఇండియా జోనల్ కో ఆర్డినేటర్ మోహన్‌వెంకట్‌రామ్ పాల్గొన్నారు.

పలు రైళ్లు దారి మళ్లింపు

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో చేపట్టనున్న ట్రాక్ నిర్వహణ పనుల కారణంగా పలు రైళ్లను దారి మళ్లించి నడపనున్నట్లు విజయవాడ డివిజన్ పీఆర్‌ఓ నుస్రత్ మండ్రుపకర్ శనివారం ఒక ప్రకటలో తెలిపారు. ఈ నెల 29, ఫిబ్రవరి 12, 19 తేదీలలో యర్నాకులం-పాట్నా (22643), ఫిబ్రవరి 3, 10, 17, 24 తేదీలలో భావ్‌నగర్-కాకినాడ పోర్టు (12756), ఈ నెల 31, ఫిబ్రవరి 2, 7, 9, 14, 16, 21, 23 తేదీలలో బెంగళూరు-గౌహతి (12509), ఈ నెల 29, 31, ఫిబ్రవరి 2, 3, 5, 7, 9, 10, 12, 14, 16, 17, 19, 21, 23, 24 తేదీలలో ఛత్రపతి శివాజీ టెర్మినల్-భువనేశ్వర్ (11019), ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 25 వరకు ధన్‌బాద్-అలప్పుజా (13351), ఫిబ్రవరి 1, 8, 15, 22 తేదీలలో టాటా-యశ్వంత్‌పూర్ (18111), ఈ నెల 31, ఫిబ్రవరి 7, 14, 21 తేదీలలో జసిడిహ్-తాంబరం (12376), ఈ నెల 29, ఫిబ్రవరి 5, 12, 19 తేదీలలో హతియా-యర్నాకులం (22837), ఫిబ్రవరి 3, 10, 17, 24 తేదీలలో హతియా-బెంగళూరు (18637), ఈ నెల 30, ఫిబ్రవరి 4, 6, 11, 13, 18, 20, 25 తేదీలలో హతియా-బెంగళూరు (12835), ఫిబ్రవరి 2, 9, 16, 23 తేదీలలో టాటా-బెంగళూరు (12889) రైళ్లు రెండు మార్గాలలో వయా విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, నిడదవోలు మీదుగా దారి మళ్లించి నడపనున్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION
■ శ్రీనివాస బిజినెస్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

DISTANCE EDUCATION
■ పారామెడికల్ ఆల్ సిద్ధ, నేచురోపతి, యోగా వంటివి, యునాని El.e.Homeo ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్, ఫైర్ & సేఫ్టీ, హోటల్ మేనేజ్‌మెంట్, గోల్డ్ ఎప్రైజర్, ఫ్యాషన్, www.bssve.in అన్ని కోర్సులకు. ఫోన్: 99639 76632

ONE SITTING
■ One Sitting, 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., MBA, BBA, BCA, B.Tech, Diploma, Agriculture, Pharmacy, Nursing (for dropouts / backlogs) from UGC recognised universities. Exams in February / March. Cont : 73383 76874

REAL ESTATE
■ D Naag రియల్ ఎస్టేట్ ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్లు అమ్మబడును & కొనబడును ✆ 90303 56262, 77804 81667
■ గొల్లపూడి, రాయనపాడు, భవానీపురం పరిసర ప్రాంతాలలో RK, జనచైతన్య, కల్పతరువు మరియేతర వెంచర్లలోనైనా ప్లాట్లు, పొలాలు అమ్మదలచినవారు సంప్రదించండి ✆ 83096 51864

FLAT FOR SALE
■ కానూరు, మన గార్డెన్స్ దగ్గర యడ్ల సత్యంగారి వీధిలో, ఫుల్లీ ఫర్నిష్డ్ 2 B/R ఫ్లాట్స్ కార్ పార్కింగ్ అన్ని సౌకర్యాలతో కలదు ✆ 81211 51014, 95056 56333
■ సింగ్‌నగర్, ఆంధ్రప్రభకాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, శ్రీసాయిహైట్స్‌లో ఫుల్లీఫర్నిష్డ్ 3 BHK-2 ఫ్లాట్స్ (బిల్టప్‌ఏరియా 1431 చ.అ.) 4th ఫ్లోర్, E/F, W/F, Ready to Occupy. ధర: 53 లక్షలు ✆ 98492 42413
■ New 2 BHK-1290 Sft., 3 BHK-1550 S.ft. ఫ్లాట్ అమ్మకమునకు కలదు. PVR Meadows (70 Flats) శ్రీ కనకదుర్గ నగర్ కాలనీ, ఆయుష్ హాస్పిటల్‌దగ్గర, VJA. No GST ✆ 97034 19192
■ కానూరు శివాజీ స్కూల్ ఎదురుగా 3 BHK ఫ్లోర్ వైజ్ ఫ్లాట్స్ మరియు తాడిగడపలో లే-అవుట్ నందు నిర్మాణంలో వున్న 155 గజాల జి+1, జి+2 ఇండిపెండెంట్ హౌస్‌లు కలవు. ✆ 70750 17255

■ విజయవాడ, గొల్లపూడి, ఆంధ్రా హాస్పిటల్ ఎదురు వెంకట సాయి ఎలైట్ నందు 3 BHK 1459 Sft తూర్పు ఫేస్, కారు పార్కింగ్‌తో అమ్మకం. సంప్ర ✆ 9441 59 59 59
■ Loyola Gardens, Friends Plaza 1st floor 3 BHK fully furnished 1590 Sft with car parking flat for sale. ✆ 8142242239, 9493120419
■ విజయవాడ - రామవరప్పాడు - అటోనగర్ రోడ్డు బత్తుల వారి వీధిలో 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ కబోర్డ్స్‌తో గృహప్రవేశానికి సిద్ధంగా అమ్మకమునకు కలదు. ✆ 80747 18582
■ 3 BHK 2160 SFT Ayodhya Gated Community Gannavaram Swimming Pool, Club House, Ready to Occupy ✆ 99492 16975. No Brokers
■ Luxury apartment flats (just 3 nos) for sale, Site:1477yards, Total flats:10 only,Each flat 4250'sqfeet (in cloud 4 cars parking), 20'x15' 4nos Bedrooms, 16'x10'and 10'x8' Bathrooms, 20'x15' kitchen, 20'x15' dining hal 20'x15' Drawing hall, 63'x17' Liveing hall, 20'10' Home theater, 1/10 Terrace garden, prime locality, beside SIT office. Prathur road, Tadepalli, contact:9246495788/99

HOUSE FOR SALE
■ రోజుకు 10 వేలు ఆదాయం కోసం, విజయవాడలో నిర్మించనున్న హైరేంజ్ 2 ఫంక్షన్ హాల్స్ వద్ద A/c గెస్ట్ హౌస్‌లు అమ్మకం. సంప్ర ✆ 9346207177
■ విజయవాడ, ఏలూరురోడ్, మాచవరం ఎస్.ఆర్.ఆర్. కాలేజీ ఎదురు, 165 చ.గ.లలో పెంకుటిల్లు, ఆంధ్రాబ్యాంక్ లోనుకు లోబడి అమ్మకమునకు కలదు. ✆ 98499 77702
■ నెలకు 90,000/- అద్దెలు వచ్చే 250 చ.గ.లలో నిర్మించిన G+3 + పెంట్ హౌస్ గల బిల్డింగ్ విజయవాడ ప్రసాదంపాడులో అమ్మకమునకు కలదు. 3.5 Cr. ✆ 76720 94576

LAND FOR SALE
■ పెడనకు 3 కి.మీ. దూరంలో బంటుమిల్లి NH-216 రోడ్డుకు ఆనుకొని య. 1.86 వ్యవసాయ భూమి గాను / కమర్షియల్ గాను అమ్మకం. ✆ 90525 13777, 98852 35642

■ విజయవాడ, దగ్గర, పి. నైనవరము గ్రామం నందు ఇళ్ళకు మధ్యన 1380 చ.గ.ల స్థలము అమ్మకం. నో బ్రోకర్స్ ✆ 90593 60344
■ బాపట్ల జిల్లా, కొరిశపాడు (మం) మేదరమెట్ల దగ్గర, దైవాలరావూరుగ్రామంలో 8 & 7 ఎకరాల వ్యవసాయ భూమి (Agriland) అమ్మబడును. ✆ 99891 57441, 99088 62323
■ ఊటీలో అగ్రికల్చర్ ల్యాండ్స్ కొనండి మరియు ప్రతి సంవత్సరం ఎకరానికి 10 లక్షలు, టాక్స్ లేని లీజు ఆదాయం పొందండి. www.ootylands.com ఫోన్: 9944131155

VILLA FOR SALE
■ Super Premium Villas for sale Beside CM Residence, Tadepalli 444 Sq. Yards, 8500 Sft with 4 car Parking. West Facing. Ph : 93953 62464, 94901 96474

PLOT FOR SALE
■ బందరు రోడ్డుకు దగ్గర, ఈడ్పుగల్లులో ఇళ్ళ మధ్య సెంటు 4 1/2 లక్షలకే, చలివేంద్రపాలెంలో ఈస్ట్ బైపాస్ ఆనుకొని 62 సెంట్లు పొలం సెంటు 1.60కు అమ్మబడును. సంప్ర: ✆ 94902 21722
■ AP అమరావతిలో తుళ్ళూరు & రాయపూడి MLA క్వార్టర్స్ వద్ద & నేలపాడు హైకోర్టు SRM & VIT & అమృత యూనివర్సిటీ ల వద్ద 90,210,480, 780,1470 గ. ప్లాట్స్ అమ్మకం ✆ 92907 63488
■ విజయవాడ, అయ్యప్పనగర్, ట్రైజర్ ఎంప్లాయిస్ కాలనీలో 94 చ.గ.లు (11x78 అడుగులు) ఖాళీ స్థలము అమ్మబడును. సంప్రదించండి: 98499 98265, 94402 02862
■ బందరురోడ్డుకు 500 మీటర్ల దూరంలో కంకిపాడు జోన్‌లో, తూర్పు బైపాస్‌రోడ్డు దగ్గరలో పోరంకిల్లువారి 12వ వెంచర్‌లో CRDA Plots ప్రీ లాంచింగ్ ఆఫర్ చ.గ.లు 9 వేలు మాత్రమే. ఫోన్: 90635 39049

TO-LET
■ 3 BHK, 1st Floor, E/F ఫ్లాట్, విజయవాడ, పటమట, N.T.R. సర్కిల్ దగ్గర, (NSM స్కూల్) మాడ్యులర్ కిచెన్, స్ప్లిట్ A/C 100% వాస్తుతో అద్దెకు కలదు. ✆ 98490 98898

COMMERCIAL
■ 7500 sft for rent in Patamata, suitable for Office, Hostels, Godowns. If interested please Call: 9676085219

TO-LET COMMERCIAL
■ Tolet for Hospital / Office 6500 Sqft in 3 Floors, Lift & Generator available in Jagadam st, Suryaraopet, VJA, Near Vijaya Speciality Hospital. ✆ 70133 15054, 94907 52242.
■ Office / Godown Independent East Facing 4200 Sft in Dt Floor & 2000 Sft in GF for Rent @ Maruthi Nagar, Masjid Rd, VJA. ✆ 70132 15054, 79899 29043
■ VJA, సూర్యారావుపేట, నక్కల రోడ్డు, పర్చింపా నాయుడు రోడ్డు కార్నర్ బిల్డింగ్ 1500 Sft, 32x48, గ్రౌండ్‌ఫ్లోర్ కమర్షియల్ షాపులకు, క్లినిక్స్, బ్యాంక్స్, ఆఫీస్‌లకు అద్దెకు కలదు. Ph: 70328 69014
■ Rent for Individual 2 Room with Attached Bathroom Big Verandah Open Balcony on 1st Floor @ Bhadrayyanagar, Patamata Nr. N.T.R Statue Ideal For Boutiques. Ph : 98490 29977

SERVICES

BUSINESS OFFER
■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మిషన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం. ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 93105 15624, 88004 96710
■ 18-28 సం॥ల యువతి యువకులకు RS 48 K స్థిర్ ఆదాయం...
మళ్లీ సర్వీసెస్+ట్రైనింగ్+జాబ్ సపోర్ట్ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd Ph: 9908743603

PEST CONTROL
■ Dr. Pest Management Solutions బెడద నివారణలో అనుభవం కలిగిన సంస్థ. ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348

WANTED
■ ప్రముఖ ట్రైనింగ్ సంస్థలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన లేడీ టెలీకాలర్స్ కావలెను. Any డిగ్రీ, fixed Salary+ incentives. Near Sentini Hospital, VJA : 9281406790/7672016790
■ ఇంటిపని, వంటపని చేయుటకు బాధ్యత గల స్త్రీలు కావలెను. (వ: 35లోపు ఉండవలెను) భోజనం, వసతికల్పించబడును. జీతం:8000/- నుండి 10,000వరకు ఇవ్వబడును. ✆ 83286 41021

■ బాలాజీ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ.జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 63010 53690, 92814 52843
■ స్వీపర్లు (ఆయాలు) కావలెను, జీతం: 12,000 ఆసక్తి గల వారు నేరుగా సంప్రదించండి. మాంటిస్సోరి కాలేజి, ఆల్ ఇండియా రేడియో స్టేషన్ ఎదురు, బందరు రోడ్డు, విజయవాడ.
■ వ్యవసాయ పరికరములు సేల్స్ చేయుటకు 30 సం.లోపు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qly: ITI / Diploma, టూ వీలర్ విత్ లైసెన్స్. ✆ 92472 82008
■ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో విద్యా బోధన నిర్వహించుటకు తోడ్పాటు అందించే ప్రముఖ విద్యా సంస్థ అయిన MENTORS అకాడమి తాడిగడప, విజయవాడకు అర్హులైన వివాహిత మహిళలు, టెలీకాలర్స్‌గా/DTP ఆపరేటర్స్‌గా (బుక్ వర్క్‌కు) కావలెను. ✆ 77300 73333
■ Luminious కంపెనీ Inverters & UPS సర్వీసింగ్ కొరకు ఫీల్డ్‌వర్క్ చేయుటకు ITI/Diploma, Electrical / Electronics అభ్యర్థులు కావలెను ✆ 94403 17317
■ Wanted Video Editor, Photoshop, Designer with good knowledge in Premiere Pro, After Effects and Photoshop. Salary : 15,000 - 25,000 ✆ 94944 83828
■ విజయవాడ రూరల్, గొల్లపూడి 1 సెంటర్‌లో ప్రముఖ టిఎస్ హాట్ రెస్టారెంట్ నందు టిఫిన్ సెక్షన్‌లో వర్క్ చేయుటకు అనుభవజ్ఞులైన వంటమేస్త్రి &రిసెప్షనిస్ట్, సప్లయర్స్ కావలెను ✆ 96761 79674
■ లేడీ అకౌంటెంట్ : విజయవాడ, ఫుడ్ ప్రొడక్ట్స్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీస్‌కు B.Com., / MBA చదివి Tally Prime, GST, IT రిటర్న్స్ అనుభవం గలవారు కావలెను. ✆ 98487 08484
■ విజయవాడలో ఇంటివద్దనే వుండి పేషెంట్‌లను /పెద్దవారిని చూసుకొనుటకు అనుభవం వున్న M/F కేర్ టేకర్స్ / నర్సులు కావలెను. రూమ్+భోజనం + మంచి జీతం ✆ 91608 35559, 78158 35561
■ విజయవాడలో పని చేయుటకు ఏ బాదరబందీ లేని భార్యాభర్తలు ఆఫీసునందు (భర్త), మరియు ఇంట్లో (భార్య) పనిచేయుటకు కావలెను. వసతి మరియు జీతం ఇవ్వబడును ✆ 81426 68666

■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498
■ విజయవాడలో పనిచేయుటకు రియల్ ఎస్టేట్ రంగంలో / ఆఫీసులలో పనిచేసి రిటైర్డ్ అయిన అనుభవజ్ఞులు కావలెను. సంప్ర॥ ✆ 91779 63720
■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 డ్రైవింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244
■ రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. ✆ 63010 53500, 92814 52828
■ ప్రముఖ డిజిటల్ కంపెనీలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, మిషన్ ఆపరేటర్స్ & హెల్పర్స్ కావలెను.. సంప్ర : ✆ 99121 43563, 76598 29999
■ ప్రముఖ ఫైనాన్స్ అనుబంధ సంస్థలో రికవరీ టెలీకాలింగ్ అనుభవం ఉన్న ఫీమేల్ మరియు ఫీల్డ్ వర్క్ ఎగ్జిక్యూటివ్స్ మేల్ కావలెను. సంప్ర : ✆ 90309 56555
■ ప్రముఖ యాడ్ ఏజెన్సీనందు పని చేయుటకు డ్రైవర్లు-12 కావలెను. AP అన్ని జిల్లాలు, జీతం : 12K-18K ✆ 99667 46245, 99853 35367
■ సెక్యూరిటీ గార్డ్స్ : ప్రముఖ సంస్థలో పని చేయడానికి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 Hrs. 12,000/- ఆటోనగర్ గేట్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, విజయవాడ. ✆ 62812 00949
■ ప్రముఖ ఆఫ్‌సెట్ ప్రింటింగ్ సంస్థలో పని చేయుటకు (డీప్యాప్ సెక్షన్)లో 2 షిఫ్ట్స్ (9 am to 4 pm) (2 pm to 10 pm) లలో M/F కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. ✆ 97009 46341
■ బ్యాంక్ అనుబంధ సంస్థలో పని చేయుటకు రిటైర్డ్ టీచర్స్ కావలెను. అర్హత: SSC to PG. Fixed Salary PF + ESI +M ✆ 7013099817, 8317595259.
■ మురళీకృష్ణ ట్రస్ట్‌లో కమ్యూనిటీ కో-ఆర్డినేటర్‌గా ఉయ్యూరు & పామర్రు మండలాలలో పని చేయుటకు ఇంటర్/డిగ్రీ అభ్యర్థులు కావలెను జీతం: 13,000/- వరకు. ✆ 78937 03344.
■ ప్రముఖ ఆఫీసు నందు పనిచేయుటకు ఫీల్డ్ అసిస్టెంట్స్ కావలెను. విజయవాడ లోకల్ గుడివాడ, మచిలీపట్నం, మైలవరం, అ: 10th, జీ: 14,000/- పెట్రోల్-3000/-, బైక్, యాండ్రాయిడ్ ఫోన్ తప్పనిసరి సం॥ 91000 97782

WANTED
విజయవాడ, బీసెంట్‌రోడ్‌లోని ప్రముఖ జ్యూయలరీ షోరూం నందు పనిచేయుటకు
SALES EXECUTIVES (Male / Female)
Qlf: Inter / Degree.
21-01-2024 from 10.00 am to 4 pm. Interviews at
HOTEL SRI BALAJI RESIDENCY
Opp. LIC Building Road, Near Jain Temple, Besant Road, Vijayawada.
✆ 9150265351

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్, మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 91777 36926
■ టిఫిన్ సెక్షన్ (హోటల్) మాస్టర్లు కావలెను. దోస, ఇడ్లీ, వడ, బోండ, చపాతి, పరోటా చేయుటకు అనుభవం గల టిఫిన్ మాస్టర్లు వెంటనే కావలెను. సంప్ర. 98488 08555
■ సెక్యూరిటీగార్డ్స్ కావలెను. విజయవాడలో కానూరు, బెంజి సర్కిల్, మసీదురోడ్డు, కె.ఆర్.మార్కెట్, ఆర్‌టిసి కాంప్లెక్స్ ఏలూరు రోడ్డు, మచిలీపట్నం నందు ప్రముఖ మొబైల్ షోరూమ్, బ్యాంకు నందు పనిచేయటానికి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వయస్సు 45సం॥ నుండి 65 సం॥లోపు ఆసక్తి గలవారు సంప్ర ॥08812-235528, 93927 11998, 93967 11998
■ విజయవాడ ఆటోనగర్‌దగ్గర డ్రై క్లీనింగ్ షాపులో పనిచేయుటకు రజక/వేరే ఎవరైన 2 ఫ్యామిలీస్ కావలెను. జీతం: 19000 + రూమ్+25కిలోల బియ్యం. 8712341151
■ Marketing Executives for a Reputed Company in Vijayawada. Qua: 10th / Inter / Degree. Contact : 7396382223
■ Wanted Fresh Graduates Male Below 25Yrs Fluent in English for Medical Representative Post. Salary+Allowances :23000 Per Month. Ph : 9849091550, 9246421550.
■ వరంగల్ ఇంట్లో ఉండి ఇంటిపని, వంట పని చేయుటకు భార్య, భర్తలు కావలెను. మంచి జీతం, వసతి భోజనం, సౌకర్యం కలదు. సంప్రదించండి. సెల్: 9866012888.
■ Urgent Requirement,10 Telecallers Required Sal:10K-20K, Vijayawada call:9704848999
■ శ్రీపాండురంగ మెగా ఐస్ క్రీమ్ పార్లర్ (బ్యాక్ షాప్)లో ప.గో.జిల్లా, పాలకొల్లు A.P లో పనికి హెల్పర్స్ యువకులు కావలెను. జీతం+వసతి+భోజనం+టిఫిన్+టీ ఫ్రీ. ఫోన్: 9348621376.

■ కస్టమర్స్ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీ/పురుషులు ఆయా,నర్సులు, వంట చేయువారు,RMP &డాక్టర్స్ కావలెను. జీ: 15000 -40000,ఫ్రీరూం+భోజనం,HYD.7995365999
■ సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 24000/-వరకు ఇవ్వబడును. HYD లో. 6302532832 / 8019117633
■ గుడివాడ మల్లయ్య పాలెంలోని ఆయిల్ రిఫైనరీలో పని చేయుటకు Asst Operators (LME/ITI) మరియు హెల్పర్స్ కావలెను సంప్రదించండి. 9666966335
■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ. 18 K. ఫోన్: 9640258899 / 9640468899.
■ గన్నవరం దగ్గర ఫ్యాక్టరీలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం రూ. 10675/- 8 గం॥ డ్యూటీ. ESI, PF కలదు. ఫోన్: 9705027748/ 040-27840628
■ Wanted Call Center Executive and Office Executive for Ashok Leyland Authorized Service dealer at Vijayawada Minimum Computer Knowledge Madatory Contact: 8499017199 / 9346004721



గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.